8688339954
ఈకాలం వార్త®
The Perfect Telugu Daily




# మట్టిలో మాణిక్యం!

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్..



గ్రామీణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన విద్యార్థిని ఏకంగా గవర్నర్ చేతుల మీదుగా రెండు గోల్డ్ మెడల్స్ అందుకొని ఔరా అనిపించింది. ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ కు చెందిన మేడే మధునిక, సీనియర్ జర్నలిస్ట్ మనికేశ్వర్ దంపతుల కూతురు మేడే సహన శాతవాహన యూనివర్సిటీలో ఎంఏ సోషియాలజీ పూర్తి చేసింది. విశ్వవిద్యాలయంలో జరిగిన రెండో స్నాతకోత్సవ కార్యక్రమంలో సహన ప్రతిభకు పురస్కారం దక్కింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా రెండు గోల్డ్ మెడల్స్ అందుకుంది. తల్లిదండ్రులతోపాటు బాబాయ్ సత్యనారాయణ, యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని సహన పేర్కొంది.



- Devender N, Eekalam News







## మార్వాడి ధర్మశాలలో నేడు నిర్వహించే కోటి దీపోత్సవానికి..

# సర్వం సిద్ధం!



ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో గల శ్రీ వెంకటేశ్వర ఆలయం (మార్వాడి ధర్మశాల) లో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాకోటి దీపోత్సవానికి సర్వం సిద్ధం చేశారు. దీపోత్సవంలో పాల్గొనడానికి వచ్చే మహిళలకు ఉచితంగా పూజా సామాగ్రి అందజేయనున్నట్లు సమితి అధ్యక్షులు ప్రమోద్ ఖత్రి తెలిపారు. కోశాధికారి రేణుకుంట రవీందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుల రవీందర్, మహిళ సభ్యులు శశికళ, శైలజ, అనిత, అపర్ణ, సమితి సభ్యులు సంతోష్ అగర్వాల్, శ్రీనివాస్, సురేష్, స్వామీ, రోడ్డ సాగర్ తదితరులు దీపోత్సవ కార్యక్రమ పర్యవేక్షకులుగా వివరించనున్నారు.

- Devender N, Eekalam News



EEKALAM NEWS, Editor: Devender Nukala. RNI(PRGI) No. TGTEL/25/A3149

8688339954
# ఈకాలం
The Perfect Telugu Daily
వార్త



6th ANNIVERSARY
ANNIVERSARY CELEBRATIONS
GSR MOTORS
Multi Brand E-Bikes sales & service
రూ. 10 చార్జింగ్ తో 5 క్వింటాళ్ల బరువున
100 కిలోమీటర్లు తీసుకెళ్లే ఎలక్ట్రిక్ లోడర్





### ఆదిలాబాద్ తాలూకా మున్నూరు కాపు సంఘానికి..

# అడహాక్ కమిటీ !





ఆదిలాబాద్ తాలూకా మున్నూరు కాపు సంఘ పాత కమిటీ గడువు ముగియడంతో వారంతా ఆదివారం పదవి విరమణ పొందారు. వారి స్థానంలో కొత్త కమిటీ ఎలక్షన్స్ నిర్వహించే వరకు అడహక్ కమిటీ వేశారు. కన్వీనర్ గా సంద అశోక్ (తాజామాజీ టిఎన్జీవోస్ ప్రెసిడెంట్), కో కన్వీనర్లుగా గాలి నర్సింగ్ తోపాటు సెకండ్ కో- కన్వీనర్ మంద అశోక్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్, మెంబర్స్ గా వడ్డీ రవికాంత్, లంక కార్తీక్, కంది గంగాధర్, నానందుల రత్న శేఖర్, గంట సురేష్, గండ్రత్ సంతోష్, జోగు రమేష్ నియామకమయ్యారు.

**- Devender N, Eekalam News**

